TIMES OF VARTHA (22-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/22/2025 8:28 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 22 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 55 పేజీలు 08 వెల : 6/-





## సమ్మక్క సారలమ్మ జాతరకు

# ప్రభుత్వం ఏర్పాట్లు

- మేడారం జాతరపై రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష
- మంత్రులు సమావేశంలో పాల్గొన్న పలువురు మంత్రులు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ఆసియాలోని అతిపెద్ద గిరిజన పండగగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. మేడారం సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మేడారాన్ని సందర్శించనున్నారు. అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. మేడారం జాతరపై రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ బలరాం నాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమ్మక్క సారలమ్మ మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా మేడారం అభివృద్ధి ప్రణాళికలపై క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నట్లు వెల్లడించారు. సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించి వారి సూచనల మేరకు గద్దె డిజైన్లను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. మేడారంలో జాతర అభివృద్ధి పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ గిరిజన సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉండాలని రేవంత్ రెడ్డి చెప్పారు. సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిశీలన కోసం ఈ నెల 23న మేడారం సందర్శించనున్నట్లు తెలిపారు. పూజారుల ఆమోదంతో అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను విడుదల చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను సూచించారు. జాతర అభివృద్ధి పనులకు సంబంధిత టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని,

మిగతా 8లో..

## వరద బాధితులను ఆదుకోవడంలో

# సర్కార్ విఫలం





ఎమ్మెల్యే హరీశ్ రావు


**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** వరద బాధితులను ఆదుకోవ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమ ర్శించారు. వానాకాలానికి ముందే నాలాలన్నీ శుభ్రం చేయాలని తెలిపారు. గతంలో కేసీఆర్ నాయ కత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నిటినీ క్లీన్ చేయించేవారని చెప్పారు. రేవంత్ రెడ్డి స్వయానా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉ ంటూ.. బస్తీలను పట్టించుకోక, నాలాలు శు భ్రం చేయకపోవడం వల్ల నాలాల నుంచి వరద వచ్చింది. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని రాంగోపాల్‌పేట

మిగతా 8లో..

# రాబోయే 3 గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు.. జర జాగ్రత్త..!

8లో..

## సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు..



**●తిప్పికొట్టిన భారత్**

**న్యూఢిల్లీ :** రిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపులకు పాల్పడటం ఇదే తొలిసారి. శనివారం సాయంత్రం జమ్ముకశ్మీర్ లోని కుప్వా రా జిల్లాలో నౌగామ్ సెక్టార్ దగ్గర భారత్-పాకిస్థాన్ బలగాల మధ్య కా ల్పులు చోటుచేసుకున్నాయి. శనివారం సాయంత్రం ఎల్‌వోసీ వెంబడి పాకిస్థాన్ బలగాలు భారత స్థావరాలపై నాలుగు రౌండ్లు కాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. ఆ కాల్పులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. దాదాపు ఒక గంటపాటు కొనసాగిన కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పాయి. అయితే ఆ ఘటనకు సంబంధించి భారత సైన్యం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

## బడాబాబుల కబ్జాలపై

# హైడ్రా ఉక్కుపాదం

- గాజులరామారంలో ఆక్రమణల కూల్చివేత
- 317 ఎకరాల భూమికి కబ్జాల నుంచి విముక్తి
- రూ. 15 వేల కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** బడా బాబుల కబ్జాలపై హైడ్రా ఆదివారం ఉ క్కుపాదం మోపింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని కాపాడింది. సర్వే నంబరు 307తో పాటు పలు సర్వే నంబర్లలో ఉన్న 317 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ప్రభుత్వ భూమిలో వెలిసిన వెంచర్లను, లే ఔట్లను తొల గించింది. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తిష్ట వేసిన కబ్జాదారుల భరతం పట్టింది. ఇదే సర్వే నంబరు చుట్టూ కబ్జాలు జరగగా.. ప్రగతినగర్ వైపు ఏకంగా లేఔట్‌లు, వెంచర్లు వేశారు. ఇందులో రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ యజమానులు, కొంతమంది అధికారులు ఉన్నారు. 12 ఎకరాలలో వెలిసిన వెంచర్‌తో పాటు.. 20 ఎకరాల మేర ఉన్న లే ఔట్‌ను తొలగించింది. అందులో తాత్కాలికంగా బడాబాబులు వేసిన షెడ్డులను, ప్రహరీలను కూల్చివేసింది. ప్రభుత్వ భూమిలో రహదారుల నిర్మాణం, కరెంటు కనెక్షన్లు ఇలా దర్జాగా సాగిపోయిన బడాబాబుల దందాకు హైడ్రా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఆక్రమణలను తొలగించిన తర్వాత చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తోంది.

**పేదల పేరిట కబ్జాలు మరోవైపు..**

ప్రగతినగర్‌వైపు బడాబాబులు ఏకంగా వెంచర్లు, లే ఔట్లు వేస్తే.. గాజులరామారం సర్వే నంబర్లు

మిగతా 8లో..

## హెచ్-1బి వీసా ఫీజు పెంపుపై ఆందోళన



రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** అమెరికా ప్రభుత్వం హెచ్-1బి వీసా ఫీజును సుమారు రూ.90 లక్షలు (సుమారు 1 లక్ష అమెరికన్ డాలర్లు) వరకు పెంచే నిర్ణయంపై రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇండో-అమెరికా సంబంధాల బలం ప్రతిభ, సాంకేతికత పరస్పర మార్పిడిలో ఉ ంది. ఇంత భారీగా ఒక్కసారిగా ఫీజు పెంపు

మిగతా 8లో..

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 22-09-2025


## గిరిజన యువతి పట్టుదల.. డాక్టర్ కావాలన్న కల సాకారం..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గిరిజన యువతి నేనావత్ దివ్య, తన అకుంఠిత దీక్ష, పట్టుదలతో డాక్టర్ కావాలన్న కలను నిజం చేసుకుంది.తండ్రి నేనావత్ అశోక్ మరణంతో తీవ్ర విషాదంలో మునిగినా, ధైర్యాన్ని కోల్పోకుండా,నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి, గద్వాల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు పొందింది. ఒక నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యకు ఉన్నత విద్య పట్ల మొదటి నుంచీ అంతులేని ఆసక్తి ఉండేది.తండ్రి మరణం ఆమెను తీవ్రంగా కలచివేసి నప్పటికీ, తన చదువును మాత్రం మధ్యలో ఆపేయాలన్న ఆలోచన చేయలేదు.కష్టపడి చదివి,నీట్ పరీక్షలో తన సత్తాను నిరూపించుకుంది. ఆమె సాధించిన ఈ విజయం గ్రామంలోని అందరికీ గర్వకారణంగా నిలిచింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు,కుటుంబ సభ్యులు ఆమెను అభి నందనలతో ముంచెత్తారు. ప్రేమతో చదువుల తల్లి అని పిలుస్తూ,ఆమె భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కష్టాలు ఎదురైనప్పటికీ, తన లక్ష్యం వైపు దృఢంగా నిలబడి గెలిచిన దివ్య పట్టుదల ఎందరికో ఆదర్శమని గ్రామస్తులు కొనియాడారు.కష్టపడితే ఏదైనా సాధించవచ్చని ఆమె విజయం మరోసారి నిరూపించిందని వారు పేర్కొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన దుర్గా మండపాలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఎడపల్లి మండల వాసులు సిద్ధమయ్యారు. ఈనెల 22 నుంచి అక్టోబరు 2వరకు దేవీ శరన్నవరాత్రులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. దుర్గా పూజలకు మండపాలు సిద్ధం చేశారు.తొమ్మిదిరోజుల పాటు కుంకుమార్చనలు, హెూమాలు,సామూహిక రుద్రాభిషేకాలు,దీపోత్సవాలు వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.రోజుకో అవతారంలో దుర్గమ్మ తల్లి భక్తులకు 9అవతారాల్లో దర్శన మివ్వనున్నారు. ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వ హించేందుకు నిర్వహకులు శరవేగంగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం దుర్గామాత ఆగమనం ఘనంగా నిర్వహించారు. దుర్గామాతను నేడు మండపాల్లో ప్రతిష్టంచనున్నారు..

## ఎడపల్లి మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఆడబిడ్డల ఆత్మీయ పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా మొదలయ్యాయి.తీరొక్క పూలతో ఉదయమే కొత్త బట్టలు కట్టుకొని బతుకమ్మలను పేర్చుకోని సాయంకాలం కాలనీ ఆడబిడ్డలంతా పాటలు పాడుకుంటూ కాలనీ కూడళ్లలో బతుకమ్మలను పెట్టి బతుకు పాటల చప్పట్లతో దరువు వేశారు.మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు మొదలు కాగా, చిన్నారులు, యువతులు, మహిళలు కాలనీల్లో, దేవాలయాల సమీపంలోనూ బతుకమ్మలను ఉంచి ఆటలాడారు.అనంతరం బతు కమ్మలను చెట్ల కింద,ఆలయాల ఎదుట నిమజ్జనం చేసి సత్తుపిండి వాయినాన్ని పంచుకున్నారు.

## కాకతీయ స్కూల్ భవనం నుంచి దూకిన విద్యార్థికి న్యాయం చేయాలి




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రెండు రోజుల క్రితం కాకతీయ స్కూల్ యమునా క్యాంపస్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి మూడు అంతస్తుల నుండి దూకడం జరిగిందని, దవడకు కాలుకు తీవ్ర గాయాలయ్యాయి, విద్యార్థి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని విద్యార్థికి సంబంధించిన పూర్తి వైద్యం యాజమాన్యం భరించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ బృందం విద్యార్థి చికిత్స పొందుతున్న ప్రవేటు ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శించి ఆస్పత్రి బయట పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి ఎఫ్ ఏ - 2 పరీక్షల్లో చిట్టీలు కొడుతున్నాడని టీచర్స్ మానసికంగా వేధించటం వలన విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని, ధనార్జనే ధ్యేయంగా స్కూల్స్ నడుపుతూ లక్షల రూపాయలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ, విద్యార్థులకు సౌకర్యాలు రక్షణ కల్పించడం లేదని, మూడు, నాలుగు అంతస్తుల ఉన్న భవనాలకు సేఫ్టీ గ్రిల్స్ జాలీలు పెట్టడం లేదని , స్కూల్ భవనం నుంచి దూకిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారని, సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, సాయి కిరణ్, ప్రసాద్, సాయి చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ జెడ్పిహెచ్ఎస్‌కు ఓవరాల్ ఛాంపియన్షిప్..

### ఫిజికల్ డైరెక్టర్ సురేందర్ కు ఘన సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

అంతర్ పాఠశాలల క్రీడా పోటీలలో కల్లెడ జిల్లా పరిషత్ హై స్కూల్ మండల స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ కవసం చేసుకుంది. ఈనెల 16, 17, 18 తేదీలలో ఆలూరు పాఠశాలలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ ఆలూరు మండల అంతర్ పాఠశాల క్రీడోత్సవాలలో జడ్.పి.హెచ్.ఎస్. కల్లెడ విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి మార్చ్ పాస్ట్ లో 2వ స్థానము, జూనియర్ గర్ల్స్ కబడ్డీలో మొదటి స్థానం, సబ్ జూనియర్ బాయ్స్ వాలీబాల్ లో మొదటి స్థానం, సబ్ జూనియర్ బాయ్స్ ఖో ఖో లో మొదటి స్థానం, జూనియర్ గర్ల్స్ ఖో ఖో లో రెండవ స్థానం, జూనియర్ గర్ల్స్ వాలీబాల్ లో రెండవ స్థానం, జూనియర్ బాయ్స్ కబడ్డీలో రెండవ స్థానం, సబ్ జూనియర్ బాయ్స్ కబడ్డీలో రెండవ స్థానం, సబ్ జూనియర్ గర్ల్స్ కబడ్డీలో రెండవ స్థానం, సబ్ జూనియర్ గర్ల్స్ ఖో ఖో లో రెండవ స్థానం, జూనియర్ బాయ్స్ షాట్ పుట్ విభాగంలో హరి కుమార్ 2వ స్థానం గెలుపొంది ఈ టోర్నమెంట్ మొత్తంలో అత్యధిక బహుమతులు గెలుపొంది ఓవరాల్ ఛాంపియన్షిప్‌గా కల్లెడ



పాఠశాల, ఆలూరు మండల అంతర పాఠశాల క్రీడోత్సవాల లో వరుసగా రెండవసారి ఓవరాల్ ఛాంపియన్స్ గా నిలవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఎస్.ఆర్.నాగరాజు తెలిపారు. ఆలూరు మండల స్థాయి అంతర్ పాఠశాల క్రీడోత్సవాలలో జడ్పీహెచ్ఎస్ కల్లాడ విద్యార్థులు సాధించిన విజయాలకు గాను వివిధ క్రీడాంశాలలో పాల్గొన్న క్రీడాకారులను, అందుకు ప్రోత్సహించిన కల్లెడ పాఠశాల పీడీ పింజ సురేందర్ ను పాఠశాల ఆవరణంలో అభినందన సభ ఏర్పాటు చేసి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు గ్రామ ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు, క్రీడాకారులను అభినందిచడం జరిగింది. పాఠశాల పీడీ పింజ సురేందని ఘనంగా సన్మానించారు. గ్రామంలో గెలుపొందిన బహుమతులతో విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామస్తులు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, పవన్ కు మార్, అరుణోదయ, సురేఖ, సునీత, సాగర్, నాగభూషణం, సునీల్ రావు, గీతా, శ్రీ వేణి, గ్రామస్తులు, గ్రామ ప్రతినిధులు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యాదిలో కళాకారుల పాట ఆట

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కవులు, కళాకారుల పాత్ర పై సాంస్కృతిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 21 సెప్టెంబర్ 2025న పెన్షనర్స్ భవన్ నిజామాబాదులో కమిటీ సభ్యులు రాధా కిషన్ అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సభలో అరుణోదయ, ప్రజానాట్యమండలి అరుణోదయ సంస్కృతి సాంఖ్య భాగస్వామ్య సంఘాల నాయకులు దాసు సిరపలింగం, అబ్దుల్, చరణ్, నర్సారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డు కొమరయ్యను, అమరవీరులను స్మరిస్తూ సాంస్కృతిక సభను ప్రారంభించారు. సభలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ లెఫ్టినెంట్ డాక్టర్ మేకల రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కవులు, కళాకారులు చేసిన కృషితోనే ప్రజా చైతన్యం వచ్చిందని, తత్ఫలితంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాటం విస్తృతమై నైజాం రాజును ప్రజలు గద్దెదించారని అన్నారు. ఆనాటి తెలంగాణలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి రైతాంగ సాయుధ పోరాటాన్ని 1948 నుంచి 52 వరకు నిర్వహించారని, నిజాము ప్రభుత్వ సైన్యాధిపతిగా ఉన్న కాసిం రాజ్వీ తెలంగాణ ప్రజలను కమ్యూనిస్టులను సుమారు 2 వేల మందిని చంపారని, వేలాది మంది మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని తెలిపారు. ఎర్రజెండా నీడలో ప్రజలని జాగృతం చేసి 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి, 10 లక్షలు ఎకరాల భూమిని ప్రజలు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తి భారతదేశాన్ని ఆలోచింప చేసిందని, దేశంలో అనేక ప్రాంతాల్లో పోరాటాలకు మార్గాన్ని సుగుమం చేసిందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులు ప్రజలు తమ త్యాగాలతో నిజాము సర్కారుని వెనక్కి కొట్టగా, భారత ప్రభుత్వం కమ్యూనిస్టులను దెబ్బతీసే కుట్ర చేసిందని ఆయన తెలిపారు. ఈ ఉద్యమంలో బందగి, కవి ప్రాణాలను బలికున్నారని ఇంకా అనేకమంది కళాకారులను హత్య చేశారని ఆయన తెలిపారు. బండి యాదగిరి, సుద్దాల , కృష్ణమాచార్య లాంటి కవులని జైల్లో నిర్బంధించారని ఆయన వివరించారు. ప్రజల కోసం ఆలోచించడం, కవిత్వం రాయడం, పాట పాడడం హిమాలయాల కన్నా ఉన్నతమన్నారు. నిజామాబాదులో ప్రత్యేకంగా ఈ సభను నిర్వహించినందుకు ఆయన అభినందించారు. ఈ సభలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సిర్ప లింగం మాట్లాడుతూ కళ కల కోసం కాదని, ప్రజల కోసం అని అందుకే ప్రజా కళాకారులను యాది చేసుకోవడం ప్రజా కళా సంస్థల బాధ్యతని వారు తెలిపారు. సమాజానికి ఆర్థికం పునాదిగా ఉండి, కళలు సంస్కృతి ఉపరి కట్టడం గా ఉంటాయని, సమాజంలో సమస్యలపై ఉద్యమం రావడానికి, వచ్చిన ఉద్యమాన్ని ఉదృతం చేయడానికి ప్రజా కళారూపాలు దోహదం చేస్తాయని వారు తెలిపారు. బండి వెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లేలివస్తావు కొడుకో నైజాం సర్కారోడా పాట నుంచి ఇదేనండి ఇదేనండి తెలంగాణ కమ్యూనిస్టు గుండెకాయ కష్టజీవికలల కోనా పాట వరకు ప్రజల్ని కదిలించి ఉద్యమ కర్తవ్యాన్ని నిర్వర్తించేటట్లు చేశాయని వారు తెలిపారు. నేటి భారతదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రకరకాల అంశాలపై ప్రజా కళాకారులుగా స్పందించి కళారూపాలను రూపొందించడం మా సంస్థలు బాధ్యతగా భావించి పనిచేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు ప్రదర్శన, డోలు ప్రదర్శన, గొబ్బియలు, నృత్యం, తెలంగాణ బ్యాలె దృశ్యాలు, పాండవుల కళాకారుల పాట, భజన కళాకారులు పాల్గొనీ ప్రదర్శనలు ఇచ్చారు. అరుణోదయ కళాకారులు అబ్దుల్, కె. గంగాధర్, నతానియల్, గోపాల్, బండమీది నరసయ్య, పోశెట్టి, మార్క్స్, శ్యామ్, సంజీవ్, డప్పు గంగారం, శివశంకర్, ప్రజానాట్యమండలి కళాకారులు గంగారాం, లక్ష్మన్, ఆర్గాన్ అంజన్న, డోలక్ నర్సింగ్, చంద్రకళ, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల నిర్మూలన సదస్సులను జయప్రదం చేయండి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పిలుపు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

మోపాల్ మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ కమిటీ పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ., రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 24 నుంచి 30 తేదీ వరకు కుల నిర్మూలన సదస్సులు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. పాలకవర్గాలు తమ రాజ్యాధికారం కోసం కులాలతో, మతాలతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. కుల నిర్మూల జరగాలంటే కులాంతర వివాహాలు, సహపంక్తి భోజనం ఇతర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో జరిగే కుల నిర్మూలన సదస్సులను ప్రజలు, మేధావులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిచ్పల్లి, ఇందల్వాయి మండల కార్యదర్శి మురళి, ప్రగతిశీల వీడి వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి కిషన్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, అరుణోదయ జిల్లా నాయకులు గంగమల్లు, మోపాల్ మండలం మాస్ లైన్ పార్టీ కార్యదర్శి గంగాధర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సామరస్యాలపై అవగాహన కలిగి ఉండాలి

### రోటరీ క్లబ్ తాజా మాజీ అధ్యక్షుడు, 3150 కాకతీయ రీజియన్ శాంతి కమిటీ చైర్మన్ బీరెల్లి విజయరావు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద గల ఆదర్శ్ హిందీ కళాశాలలో ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కొరకై అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ జిల్లా 3150 కాకతీయ రీజియన్ శాంతి కమిటీ చైర్మన్, రోటరీ రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ తాజా మాజీ అధ్యక్షుడు బీరెల్లి విజయ రావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ప్రపంచంలో వాతావరణం శాంతి సామరస్యాలకు అనుకూలంగా లేదని, కొన్ని దేశాలు అనవసరంగా యుద్ధ వాతావరణంలో జీవిస్తున్నారని, విద్యార్థి దశనుంచే విద్యార్థులు శాంతి సంఘర్షణ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని, మన చుట్టూ ఉన్న వాతావరణం కూడా శాంతియుతంగా ఉండాలని భావనతో మెలగాలని కోరారు. తదనంతరం ముఖ్యఅతిథికి క్లబ్ తరఫున అధ్యక్షులు వారి సభ్యుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవింద్ జవహర్, కార్య నిర్వహణ అధికారి బిరెల్లి నర్సింగరావు, సుధీర్ గుప్తా, డాక్టర్ అంకిత్ అగర్వాల్, సుధీర్ గుప్తా, శ్రీరామ్ సోనీ, జుగల్ సోనీ, కళాశాల ప్రిన్సిపాల్ సంపత్, వారి సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ సర్కిల్ పోటీల్లో నిజామాబాద్ జిల్లాకు తృతీయ స్థానం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ సర్కిల్ క్రీడా పోటీలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈనెల 18,19, 20 తేదీలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఇంటర్ సర్కిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్, చెస్ ఛాంపియన్షిప్ లో భాగంగా మన ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జట్టు టీం ఈవెంట్ విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించింది. మొదటి స్థానం వరంగల్, ద్వితీయ స్థానం కరీంనగర్, తృతీయ స్థానం నిజామాబాదు సాదించారు. అలాగే వ్యక్తిగత విభాగంలో బి కృష్ణ కాంత్, ఏఈ ఆపరేషన్ బషీరాబాద్ మొదటి స్థానం, ఓపెన్ డబుల్ విభాగంలో ద్వితీయ స్థానం, వి. శివతేజ రెడ్డి, సబ్ ఇంజనీర్ తాడ్వాయి ( కామారెడ్డి) ఓపెన్ డబుల్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. అదేవిధంగా టీమ్ ఈవెంట్ విభాగంలో రూప్ సాయి, సబ్ ఇంజనీర్ ( పెర్కిట్ సబ్ డివిజన్ ) హన్మాండ్లు, ఆర్టిజన్2, బాన్సువాడ రూరల్ సెక్షన్, ప్రశాంత్ సబ్ ఇంజనీర్ ( నిజామబాద్ సబ్ డివిజన్ టౌన్ 3) లు తమ వంతు పాత్ర పోషించి మన జట్టుకి తృతీయ స్థానం సాధించారు.



TIMES OF VARTHA (22-09-2025)MAD_times of varha main (13-2).qxd 9/22/2025 8:28 AM Page 3

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
22-09-2025


## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆదివారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలోని ఓ కూడలిలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 5 గురు లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. అనంతరం మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి లు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది



మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. మండలంలో ఇటీవల 22 లక్షల ఆర్థిక సహాయాన్ని పలు గ్రామాల పేదలకు అందించమని చెప్పారు. బోనకల్ మండల కేంద్రములో 2.53 లక్షల ఆర్థిక సహాయం అందినది అని, పలు లబ్దిదారుల వివరాలు తెలిపారు. మరీదు పద్మ - 12,500, బాలు పాపయ్య- 25,000, ఆత్మకూరీ లక్ష్మీదేవి - 50,000, షేక్ నూర్జహాన్ - 20,000,మరీదు ధనలక్ష్మి - 32,500, బాధావత్ సాంబశివరావు - 27,500, లింగం నాగమణి - 60,000 షేక్ మస్తాన్ బీ - 25,000 ఇలా పలు లబ్దిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదా నాయక్, పోటు వెంకటేశ్వర్లు, బీపీ నాయక్, మరీదు శ్రీనివాసరావు, పాసంగులపాటి కోటేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల మహేశ్వరరావు, బానొత్ జ్వాల, గుగులోత్ వేణు, భూక్యా బాలకృష్ణ, మంద హైమవతి, జయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సాటాపూర్ దుర్గాదేవి శరన్నవరాత్రులకు విరాళం

### రూ 11 వేల 111విరాళం అందజేసిన అబ్బగోని లక్ష్మీ నర్సయ్యగౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**

రెంజల్ మండలం,సాటాపూర్ గ్రామంలో ఈ ఏడాది తొలిసారిగా నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు గ్రామ పెద్దలు అబ్బగోని లక్ష్మీ నర్సయ్య గౌడ్ రూ.11,111 విరాళంగా అందజేశారు.దుర్గామాత ప్రతిష్టాపన కోసం ఏర్పాట్లు చేస్తున్న గ్రామ దుర్గామాత యూత్ కమిటీ ప్రతినిధులకు ఆయన ఈ విరాళాన్ని అందజేశారు.గ్రామంలో మొట్టమొదటిసారిగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు, యువత కలిసి సన్నాహాలు చేస్తున్నారు. గురువారం మండప నిర్మాణానికి భూమి పూజ కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు లక్ష్మీ నర్సయ్య గౌడ్ కుటుంబానికి దుర్గామాత ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా దేవి యూత్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు.ఈ విరాళం ఉత్సవాల నిర్వహణకు ఎంతగానో తోడ్పడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.



## భద్రతా చర్యలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరగవు..




**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ప్రజలు ఇండ్ల వద్ద, వ్యవసాయ పంటపోలాల్లో భద్రతా చర్యలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరగవని, విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే తమ శాఖ అధికారులు,ఉద్యోగులతో పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏడిఈ ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామం లో పొలంబాట కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి వారికీ పలు సూచనలు చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని, భద్రత చర్యల్లో నిర్లక్ష్యం,అవగాహన లోపంతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకమైన పరికరాలు వాడడం, రైతులు వ్యవసాయ మోటార్ల స్టార్టర్ల వద్ద భద్రతా ప్రమాణాలు(ఎర్తింగ్) పాటించక పోవడం వంటి కారణాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వీటి నివారణకు చేపట్టిన రైతు పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు.వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిపోయిన స్తంభాలను మారుస్తున్నామని, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తు న్నామని వివరించారు. ట్రాన్స్ ఫార్మర్లపై టోల్ ఫ్రీ నంబర్ 1912 రాయిస్తున్నామని, రైతులకు ఏమైనా సమస్యలుంటే తమకు తెలియజేయాలని సూచించారు. రైతులు తమ బోర్ మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకొంటే విద్యుత్ సమస్యలు రావన్నారు. విద్యుత్ సమస్యలు రైతులు తామే పరిష్కరించుకోకుండా తమ సిబ్బందికి తెలియజేయాలన్నారు. తక్కువసామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల స్థానంలో ఎక్కువసామర్థ్యం ఉన్న ట్రాన్స్ఫార్మర్లను బిగించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పవన్, సాయిబాబా, గణేష్, లాలు, రైతులు తదితరులున్నారు.

## ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ

### మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే కృష్ణారావు

**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్పల్లి**

బాలానగర్ డివిజన్ పరిధిలో ఆదివారం సాయంత్రం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దుర్గామాత గుడి ప్రాంగణంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇంటి ఇంటి నుంచి తెచ్చిన పువ్వులతో తయారు చేసిన బతుకమ్మలను ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు గుడి ప్రాంగణానికి చేరుకున్నారు. పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ వేదికను కిక్కిరిసేలా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించేదే బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. పండుగలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, ముఖ్యంగా బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన అన్నారు. తొమ్మిది రోజులపాటు జరిపే ఈ వేడుకలు ప్రకృతి పట్ల గౌరవాన్ని చాటుతాయని, తెలంగాణ సంప్రదాయాలను సజీవంగా ఉంచుతున్నాయని ఎమ్మెల్యే కృష్ణారావు కొనియాడారు. వేడుకలను పోలీసులు పర్యవేక్షించగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు.



## ఓనం పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు

### మళయాళీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం... కృష్ణారావు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

ఓనం పండుగ సందర్భంగా మలయాళీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు. నవోదయ మలయాళీ కల్చరల్ అసోసియేషన్ కూకట్ పల్లి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నైనా గార్డెన్స్ లో నిర్వహించిన ఓనం పండుగ వేడుకల్లో మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి గ్రామంలో సుమారు నలభై ఏళ్ల క్రితమే మలయాళీలు నివాసం ఉండేవారని వారు ఉండే ప్రాంతానికి కేరళ బస్తీ అనే పేరు వచ్చిందని తెలిపారు. కేరళ ప్రజలకు తెలంగాణ ప్రజలకు నడుమ ఎన్నో ఏళ్లుగా సోదరభావం కొనసాగుతుందని తెలిపారు. కూకట్పల్లి నియోజకవర్గంలో కూకట్ పల్లి, ఫతే నగర్, బోయింపల్లి, తదితర ప్రాంతాల్లో మలయాళీలు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారని వారందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో ఏ చిన్న సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. తాను 32 ఏళ్లుగా అయ్యప్ప దీక్ష తీసుకొని కేరళ లోని అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లి వస్తుంటాననీ కేరళ రాష్ట్రం భక్తి భావానికి నిలయమని కొనియాడారు. అనంతరం ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.




ఈ సందర్భంగా అసోసియేషన్ తరపున మాధవరం కృష్ణారావు ని సత్కరించారు. కార్యక్రమలో మలయాళీ అసోసియేషన్ ప్రతినిధులు సురేంద్రన్, బాబు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకల్లో పాల్గొన్నారు..

## రెంజల్ మైనార్టీ కళాశాల విద్యార్థిని జాతీయ క్రీడలకు ఎంపిక...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్**



రెంజల్ మండల మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూలు, కళాశాలకు చెందిన ఓ.స్ఫూర్తి బాల్ బ్యాడ్మింటన్ జాతీయ పోటీలకు ఎంపిక అయింది.విద్యార్థిని కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఇటీవల ఆసిఫాబాద్ లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని బాల్ బ్యాట్మెంటన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో జాతీయ క్రీడ పోటీలకు ఎంపిక చేసినట్లు కళాశాల పిడి భాగ్యశ్రీ,పిఈటి శ్యామల తెలిపారు.జాతీయ స్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్షియా నజమ్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

## భార్య మందలించిందని భర్త ఆత్మహత్య



**టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్పల్లి**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలానికి చెందిన వడ్డే సంతోష్ (23), శృతితో ఏడునెలల క్రితం వివాహం జరిగింది. జీవనోపాధి కోసం బాలానగర్ పోలీస్స్టేషన్ పరిధిలోని గౌతమ్నగర్లో నివాసం ఏర్పరుచుకున్నారు. సంతోష్ ఇటీవల మద్యం అలవాటు పడ్డాడు. దీనిపై భార్యతో తరచూ వాగ్వాదాలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య మందలించగా, రాత్రంతా తగాదాలు జరిగాయి. ఆదివారం ఉదయం ఇరుగుపొరుగువారు తలుపు తట్టినా స్పందన లేకపోవడంతో పోలీసులు సహాయంతో తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా, సంతోష్ చున్నీతో ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య శృతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## ఇసుక ర్యాంపు తొలగింపు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చిన్న మండవ, తదితర గ్రామాలలో ఉన్న ఇసుక అక్రమ రవాణా అరికట్టుటకు పోలీసు మరియు రెవెన్యూ వారు ఇసుక రవాణాకు ఏర్పాటుచేసిన ఇసుక ర్యాంపులను తొలగించడం జరిగింది. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారి పైన చర్య తీసుకోవడం జరుగుతుంది అని వారు తెలిపారు.



## ఘనంగా జమాళ్ళపల్లిలో బతుకమ్మ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ విద్యార్థుల ఆధ్వర్యంలో జమాళ్ళపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం రెండవ రోజుకు చేరుకుంది. గ్రామంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా సంస్కృతిలో భాగంగా సద్దుల బతుకమ్మను పేర్చి తమ సంతోషాన్ని, కష్టాలను , సుఖాలను తెలియజేసుకుంటూ, ఆటల ద్వారా, పాటల ద్వారా తెలియజేస్తారని, మారుతున్న సమాజానికి కనుగునంగా మహిళా సాధికారత పై పోరాడుతూనే , స్త్రీ శక్తిని చాటుతారని తెలియజేసారు.ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలని ,ప్రతి ఒక్క విద్యార్థి సేవాభావంతో సమాజానికి అంకితం కావాలని, విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జక్కుల స్వాతి, విశిష్ట అతిథులుగా శ్రీకళ, పద్మ, విజయ్, అధ్యాపకులు స్వరూప, సృజన , శ్రవణ్ కుమార్ తో పాటుగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు...

## కూకట్పల్లిలో బతుకమ్మ సంబరాలు షురూ..

### ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. రాష్ట్రంలోనే అతిపెద్ద పండుగ దసరా సందర్భంగా కూకట్ పల్లి లో బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. బతుకమ్మ ఉత్సవాలు మొత్తం రాష్ట్రంలో కంటే ఒకరోజు ముందుగానే ప్రారంభమయ్యేది హైదరాబాద్ కూకట్ పల్లి లోనే. ఆదివారం జరిగిన ఈ ఉత్సవాలకు టీపీసీసీ ఉపాధ్యక్షులు జైరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ సెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా జరయ్యారు. ఉత్సవాలను తిలకించారు. మహిళలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. బతుకమ్మను స్వయంగా ఆయన తన తలపై పెట్టుకుని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు .గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించేలా ఎల్బీ స్టేడియంలో పదివేల మందితో బతుకమ్మ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాధవ రం శ్రీనివాసరావు, గూడెపు నాగరాజు, రంగభాస్కర్ , మేకల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో అంగన్వాడీలు.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలోబతుకమ్మ సంబరాల్లో భాగంగా మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ



సంబరాల్లో జిల్లా కలెక్టరేట్ వద్ద బతుకమ్మ సంబరాల్లో ఆటపాటలు, నృత్యంలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోసూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## సత్యమూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో సేవ పక్వాడు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కన్వీనర్ బక్క సత్యమూర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
22-09-2025
4

# ఆదిలాబాద్‌లో భారీ భూ కుంభకోణం

- కోట్ల విలువ చేసే భూమికి నకిలీ సెల్ డీడ్ ధ్రువీకరణ పత్రాల తయారు చేసి భూమి స్వాహా
- భూ కుంభకోణంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకం
- పరారీలో సబ్ రిజిస్టర్, ఇద్దరు ఉద్యోగుల అరెస్ట్..





**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రియల్ మాఫియా ఆగడాలు విస్తారమవుతున్నాయి. ప్రభుత్వ భూములపై కన్నేసి నకిలీ ధ్రువీకరణ పత్రాల ద్వారా కోట్ల రూపాయలు దోచుకుంటున్న మాఫియా యథేచ్ఛగా సాగిపోతుండగా, తాజాగా బయటపడ్డ భారీ భూకుంభకోణం కలకలం రేపుతోంది. సెప్టెంబర్ 20న జిల్లా కేంద్రంలో అతి విలువైన ఏడు ప్లాట్లను రెండవ సారి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. మావల్ పోలీసుల దర్యాప్తులో ఈ కుంభకోణం బహిర్గతమైంది. 'మీ సేవ' కార్యక్రమంలో మిల్లిందు కార్తల్ వార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో భూభాగోతం బహిర్గతమైందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు నేరుగా ప్రమేయం కలిగి ఉండడం చర్చనీయాంశమైంది. ఎస్పీ ఆదేశాల మేరకు మావల్ సీఐ కర్ర స్వామి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌లు కేసు నమోదు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఆర్‌డబ్ల్యూఎస్‌లో డీఈగా పనిచేస్తున్న నానం వెంకట రమణ, రిమ్స్‌లో ఆయుష్ విభాగంలో పనిచేస్తున్న బెజ్జవార్ సంజీవ్‌కుమార్, ఉస్కేమల్ల తిరుపతి ఉన్నారు. ముఖ్య నిందితుడిగా ఉన్న సబ్‌రిజిస్ట్రార్ రూ.7 లక్షలు లంచం తీసుకున్నట్లు తేలడంతో ఆయనపై కేసు నమోదు చేశారు. అయితే సబ్‌రిజిస్ట్రార్ పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ఈ కుంభకోణం ఆదిలాబాద్‌కే పరిమితం కాకుండా, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో కూడా ఇలాంటి అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. పోలీసులు పకడ్బందీగా విచారణ కొనసాగిస్తే అనేక భూ మాఫియా దందాలు బహిర్గతమయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

## జగన్నాధపురంలో అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని**

చింతకాని మండలంలోని జగన్నాధపురం గ్రామంలో అదనంగా 14 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో కొత్తగా ఇళ్లు నిర్మించిన ప్రాంతాలు, అలాగే స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉన్నచోట అవసరాన్ని గుర్తించి ఈ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల నాగార్జున, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వేల్పుల అనిల్ కుమార్, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస ఎల్లయ్య, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ, గ్రామ ఉపాధ్యక్షుడు యరమాల ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సైదా తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై సంతోషం వ్యక్తం చేశారు.

## ఇసుకఅక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వీరేంద్ర హెచ్చరిక




**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

చింతకాని మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా చిన్న మండవ తదితర గ్రామాల లో ఉన్న ఇసుక అక్రమ రవాణా అరికట్టుటకు పోలీసు రెవెన్యూ వారు ఇసుక రవాణాకు ఏర్పాటు చేసిన ఇసుక ర్యాంపులను తొలగించడం జరిగింది. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారి పైన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## ఆదిలాబాద్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌక్‌లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, డీసీసీబీ చైర్మన్ అడ్డీ బోజారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పెద్ద మల్లారెడ్డిలో ఐమాక్స్ లైట్లు రాక ఇబ్బందులు

### పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గత కొద్ది రోజుల నుండి మెయిన్ చెవరస్త మసీద్ వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. కానీ అవి నిరుపయోగంగా ఉంటున్నాయి. దాతల సహకారంతో మెయిన్ చేవరస్తల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. అయితే బతుకమ్మపండగలు, దసరా, దీపావళి సందర్భంగా లైట్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయాలని అలాగే విద్యుత్ స్తంభాల వద్ద కరెంటుప్రమాదంగా పొంచి ఉంది. ఉదయం నుండి సాయంత్రం వరకు స్వీట్ లైట్స్ వేలుగుతూనే ఉంటున్నాయి. వాటిని సరిచేసి ,ఆన్ ఆఫ్ ,చేయగలరని గ్రామస్తులు కోరుచున్నారు.

## సీతంపేటలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన నారపోగు జ్యోతి కి 21,500/-రూపాయలు, చంద్రకాని రమాదేవి కి 44,000/-రూపాయలు, కొత్తపల్లి లక్ష్మి కి 28,000/-రూపాయలు ,మేడ ద్వారకా 18,500/,షేక్ సమినిబి 22,500/,నర్సింగుల మాధవి 23,500/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, ఉపాధ్యక్షులు నారపోగు మల్లయ్య,శాఖ సెక్రటరీ ఆవుల లింగయ్య, మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలూరి శ్రీనివాసరావు,పోలూరి పుల్లారావు,కాటమనేని పుల్లయ్య, జక్కుల సత్యం,మణికల వెంకటేశ్వర్లు,మాజీ వార్డ్ మెంబెర్స్ నారపోగు వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్,ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ కంపాటి వెంకటేశ్వర్లు, జాల శ్రీనివాస్, దేవాదయ కమిటీ మెంబెర్ బూర వీరబాబు, బూర వెంకట్రావు, కప్పల ఉపేందర్, ఆవుల నాగమల్లేశ్వరావు, చంద్రకాని శేషయ్య, ఆవుల బాబు,నర్సింగుల బిక్షమయ్య, కంచర్ల పూర్ణ, జక్కుల వెంకటేశ్వర్లు, సారిక వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఆసిఫాబాద్ వ్యవసాయాధికారి ఆర్.శ్రీనివాస్‌రావుపై సస్పెన్షన్ వేటు

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయాధికారి ఆర్.శ్రీనివాస్‌రావుపై ఆదివారం సస్పెన్షన్ వేటు పడింది. యూరియా పంపిణీ వ్యవహారంలో పర్యవేక్షణ లోపించడం, జిల్లా కలెక్టర్‌కు సకాలంలో సమాచారం అందించకపో వడం, విత్తనాల పంపిణీలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం, అలాగే కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



నాగులవంచ పంచాయతీ ఆఫీస్ నందు గ్రామానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 3,81,500/- రూపాయలు రూపాయల చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, నాగులవంచ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం మరియు రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంపల్లి శేషగిరి కాంగ్రెస్ నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసినారు. 3,81,500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, వెచ్చ మంగయ్య, ఎల్లంపల్లి చిన్న అప్పారావు, నెల్లూరి రమేష్, ముత్తినేని వెంకటేశ్వర్లు, కోలేటి పెద్ద బ్రహ్మం, చిర్ర లింగం బాబు, గంధం వెంకటరత్నం, ఎస్కే సొందు, బుక్య లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, గార్లపాటి కాంతారావు, కాసాని బాలు, మంద సంపత్, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పగడాల



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చింతకాని మండలంలోని వివిధ గ్రామాలకు సంబం ధించిన లబ్ధిదారులకు వివిధ అనారోగ్య కారణాలతో హాస్పటల్లో చికిత్స చేసుకున్నందుకు సీఎం రిలీఫ్ ఫండ్ లు చెక్కులను రిలీజ్ చేసిన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మల్ జిల్లాలో నేడు ప్రజా వాణి రాద్దు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

నిర్మల్ జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో (సెప్టెంబర్ 22, సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం, వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక ప్రజావాణి మళ్లీ నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర సమస్యలపై సంబంధిత శాఖాధికారులను నేరుగా సంప్రదించాలని సూచించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, వర్షాలు కొనసాగుతున్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### ఇచ్చోడా సీఐ బండారి రాజు



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఇచ్చోడా సీఐ బండారి రాజు హెచ్చరించారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా బి గ్రామం శని వారం 8 మంది యువకులు ఈతకు వెళ్లగా అందులో ఒక వ్యక్తి అనుమానాస్పదగా మృతి గా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని ఇచ్చోడ సిఐ బండారి రాజు వెల్లడి ంచారు. ఈ సంఘటన పై ఇచ్చోడా పోలీస్ స్టేషన్ అనుమానాస్పదగా మృతి కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని ఇచ్చోడ సిఐ బండారి రాజు తేలిపారు. ఈ సంఘటనపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా లో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, వాట్సాప్ద్వార షేర్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వాట్సప్ అడ్మిన్లు విషయాన్ని గమనిస్తూ ఉండాలని ఎలాంటి విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారి సందేశాలను వెంటనే తొలగించాలని సిఐ రాజు సూచించారు.

## ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం

### ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా

### వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు

### మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్: మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్**

అనారోగ్య సమస్యలతో ప్రవేట్ హాస్పిటల్స్ లో చికిత్స తీసుకున్న గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం శ్రీనివాసరావుకి ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి సిఫార్సుతో సుమారు 40,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేయటం జరిగినది. లబ్ధిదారుడు భాగం శ్రీనివాసరావు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి రెవిన్యూ గృహ నిర్మాణ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మద్దినేని స్వర్ణకుమారి , కొప్పుల చంద్రశేఖర్ టెలికాం డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ , భాగం నాగేశ్వరరావు,బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గార్లపాటి మనీషాని సన్మానించిన ప్రజాప్రతినిధులు



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

ఇటీవల విడుదలైన ఫలితాలలో మెడికల్ సీట్ సాధించిన గార్లపాటి సైదులు, యేసుకర్ణ కుమార్తె మనీషా ని సిపిఎం,సిపిఐ, బి.ర్.ఎస్, బి. ఎస్. పి నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.వారు మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామం లో మెడికల్ సీటు రావడం మాకు మా గ్రామనికి ఎంతో గర్వకారణం అన్నారు,మరియు నిత్యం డైలీ కూలి పనులకు వెళ్లి జీవనం సాగించే గార్లపాటి సైదులు, యేసుకర్ణ తన కూతురుని ఇంత బాగా చదివించడం చాలా గొప్ప విషయం అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు సామినేని రామారావు, మండల నాయకులు సామినేని అప్పారావు , కృష్ణ , బి. ఎస్. పి నాయకులుజిల్లా కార్యదర్శి, మరియు మధిర అసెంబ్లీ ఇంచార్జి దారెల్లి రమేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులుపంగ గోపయ్య, దారెల్లి సురేష్ ,సిపిఎం మాజీ వైస్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి. సుందర్రావు , డాక్టర్అచ్చయ్య,రామకోటయ్య ,గరికపాటి వీరయ్య ,ఐతం సుందర్రావు,శాంసన్ కొండలరావు, దామల రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు దసరా, బతుకమ్మ వేడుకలు





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

మండలంలోని తిమ్మాపూర్ లో గల గ్రీన్ వుడ్ సిబిఎస్ఈ పాఠశాలలో ఆదివారం ముందస్తు దసరా, బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్ మాట్లాడుతూ, దసరా పండుగ సందర్భంగా దేవి నవరాత్రులు, విజయదశమి వేడుకలను ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా ఈ పండుగలు నిర్వహించుకుంటారని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయినిలు బతుకమ్మలను పేర్చి, తమ ఆట పాటలతో బతుకమ్మలను కొలిచారు. అనంతరం పాఠశాల ఆవరణలో భారీ రావణాసురుని ప్రతిమను దహనం చేశారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, ప్రజలందరికీ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ భరద్వాజ నాయుడు, ఏజిఎం పవన్ కుమార్ లు పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుపతిగా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా వెలువడనున్న ప్రకటనలు

### న్యూఢిల్లీలో పిఎల్ఆర్ బోనస్....
### హైదరాబాద్ లో లాభాల వాటా
### నేడు ఒకేరోజు రెండు కీలక సమావేశాలు
### కార్మికుల కష్టానికి తగ్గ ప్రతిఫలం లభించేనా..?



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

సింగరేణి కార్మికుల సంబంధించి రెండు కీలకమైన ప్రకటనలు సోమవారం వెలువడనున్నాయి. న్యూఢిల్లీలో కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులతో జరగనున్న స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల పెర్ఫార్మన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్) బోనస్ చెల్లింపునకై సమావేశం జరుగుతుండగా, హైదరాబాద్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపి ల, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యే ఈ సమావేశంలో 2024 - 25 సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలు ప్రకటించి, అనంతరం కార్మికులకు లాభాల వాటా ను సైతం ప్రకటింపనున్నారు. దీంతో సోమవారం జరుగు ఈ రెండు నిర్ణయాలపై సింగరేణి వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భ గనులలో అనేక ప్రమాదాలకు ఓర్చి, సింగరేణి కార్మికులు తమ కష్టాన్ని చెమటగా మార్చి, భూగర్భం నుండి నల్ల బంగారం వెలికి తీసి, దేశానికి వెలుగునిచ్చే కార్మికుల కష్టార్జితానికి, బొగ్గు పొరల్లో అసువులు బాసిన కార్మికుల త్యాగాలకు ప్రతీకగా వచ్చిన లాభాల నుండి పాలకులు, యాజమాన్యాలు ఏ మేరకు కార్మికుల కష్టార్జితంలో కొంత భాగాన్ని అందిస్తారో నేటి సమావేశాలలో తెలియనుంది.

### న్యూఢిల్లీ వేదికగా పిఎల్ఆర్ బోనస్ పై సమావేశం

దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు చెల్లించే పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్), దీపావళి బోనస్ చెల్లింపుపై సోమవారం న్యూఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలతో కోలిండియా యాజమాన్యం,సింగరేణి యాజమాన్యం చర్చలు జరగనున్నాయి. ఈచర్చల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియాకు వచ్చిన లాభాల్లో కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ చెల్లింపు పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. బొగ్గు పరిశ్రమలకు 2023-24 ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాల్లో నుండి కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ 93,750రూపాయలు కోలిండియా , సింగరేణి యాజమాన్యాలు కార్మికులకు చెల్లించారు. ఈసమావేశంలో కోలిండియా ప్రతినిధులతో పాటు సింగరేణి ప్రతినిధులు , జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీ యూసీ , సిఐటియు , హెచ్ఎంఎస్ , బిఎంఎస్ నాయకులు పాల్గొననున్నారు. 2010-11 ఆర్థిక సంవత్సరంలో 21 వేల రూపాయలు పిఎల్ఆర్ బోనస్ చెల్లించగా, 2011-12లో 26 వేలు, 2012-13లో 31,500, 2013-14లో 40 వేలు, 2014-15లో 48,500, 2015-16లో 54 వేలు, 2016-17 లో 57 వేలు, 2017-18లో 60,500, 2018- 19 లో 64,700, 2019-20లో 68,500, 2020-21లో 72,500, 2021-22లో 76,500రూపాయలు, 2022-23లో 85,000, 2023-24లో 93,750 రూపాయలు పిఎల్ఆర్ బోనస్ బొగ్గు గని కార్మికులకు చెల్లించారు. కాగా కోలిండియాలో దసరా పండుగ ముందు పిఎల్ఆర్ బోనస్ చెల్లిస్తుండగా,సింగరేణిలో దీపావళి పండుగకు ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది.

### ప్రకటించనున్న సింగరేణి లాభాలు

ఆర్థిక ముగిసి సుమారు ఆరు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఎట్టకేలకు సోమవారం హైదరాబాద్ వేదికగా సింగరేణికి 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని గల మంత్రులు, కోల్ బెల్ట్ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపి లు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై, 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించి, అనంతరం అందులో నుండి కార్మికులకు లాభాల వాటా చెల్లింపు పై ప్రకటన సైతం చేయనున్నారు. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం ఆదివారం ఆహ్వాన పత్రికను విడుదల చేసింది. లాభాలు ప్రకటించాలని, లాభాల వాటా 35 శాతం చెల్లించాలని సింగరేణి వ్యాప్తంగా గత మూడు నాలుగు నెలలుగా కార్మికులు కార్మిక సంఘాలు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుండటం గమనార్హం. కార్మికులు, కార్మిక సంఘాల ఆందోళనతో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సింగరేణి 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలు, అనంతరం కార్మికులకు లాభాలవాటా పై సోమవారం ప్రకటన చేయనున్నాయి. అదేవిధంగా న్యూఢిల్లీలో పిఎల్ఆర్ బోనస్ చెల్లింపునకై జరుగు సమావేశంలో యాజమాన్య ప్రతినిధులు సింగరేణికి వచ్చినా లాభాలను తెలియపరచి, సమావేశంలో పాల్గొనుతుండగా, ఆ సమావేశంలో తెలియజేయడానికి ముందే సింగరేణిలో తెలియజేయాల్సిన అవశ్యకత ఏర్పడటంతో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ముఖ్యమంత్రితో హుటాహుటిన హుటాహుటిన సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనే ఊహాగానాలు సింగరేణి వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి 490 కోట్ల రూపాయలు లాభం రాగా అందులో ఉండి కార్మికులకు 21 శాతం లాభాల వాటా చెల్లించారు. అదేవిధంగా 2015-16 లో 1066 కోట్ల రూపాయల నుంచి 23శాతం, 2016-17 లో 395 కోట్ల రూపాయల నుంచి 25 శాతం,2017-18 లో 1212 కోట్ల రూపాయల నుంచి 27 శాతం, 2018-19 లో 1763 కోట్ల రూపాయల నుంచి 28 శాతం,2019-20 లో 993 కోట్ల రూపాయల నుంచి 28 శాతం,2020-21 లో 272 కోట్ల రూపాయల నుంచి 29 శాతం, 2021-22 లో 1227 కోట్ల రూపాయల నుంచి 30 శాతం, 2022-23 లో 2222 కోట్ల రూపాయల నుంచి 32 శాతం, 2023-24 లో 4701 కోట్ల రూపాయల నుంచి 33 శాతం లోపాల వాటా చెల్లించారు. నేటి సమావేశంలో ఇంతవరకు కార్మికులకు లాభాలు వాటా చెల్లిస్తారని కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



## తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ.... అన్నదాన కార్యక్రమం

### తెలంగాణ ఉద్యమ కారులు సేవాభావం
### వారి ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేయాలి
### అమర వీరుల స్తూపం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం
### పాల్గొన్న ఉద్యమకారులు, ఉద్యోగ, కుల సంఘాల నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల నేతృత్వంలో తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ... పెత్రమాస (బతుకమ్మ) పండుగల భాగంగా పేదలకు ఉన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో జిల్లా నాయకులు శ్రీను, మాల మహానాడు రాష్ట్ర నాయకులు పిల్లి సుధాకర్ తదితరులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముఖ్య కారణం అమరుల త్యాగాల ఫలితమేనని అన్నారు. పదకొండు వందల మంది విద్యార్థులు, ఉద్యమకారులు ఆత్మబలిదానంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారం అయిందని మరోసారి గుర్తుకు చేశారు. ప్రభుత్వాలు ఏవైనా అమరవీరుల ఆశయ సాధన కోసం పనిచేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల పాత్రను ప్రభుత్వాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అన్నదాన కార్యక్రమంలో వందలాది బాటసారులకు అన్నదానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు చిత్తారి సోమన్న, ఎండి వాహేద్, గాడి పెల్లి అనిల్ తదితర ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు

### జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రక్తదానం చేయడంతో అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చునని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సొసైటీ జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రక్తదానం చేయడంతో గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్, తలసేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని, రక్తదానం చేయడం వల్ల శరీరంలో నూతన రక్తం పెంపొంది, ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. సికిల్ సెల్, తలసేమియా బాధితులకు రక్తం అవసరం ఎప్పటికీ ఉంటుందని, యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని, ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్, ఇతర శాఖల వారీగా స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రక్తదాన శిబిరాలు నిర్వహించి, యూనిట్లను సేకరించి, ప్రజల ప్రాణ రక్షణలో వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని, రక్త దానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**

మంచిర్యాలలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలిపాక శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి కి లేఖను పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా నేడు ఉత్తర తెలంగాణలోనే వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాలలో అగ్ర భాగంలో కొనసాగుతుందని తెలిపారు. ఇటీవల పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాలలో వందే భారత్ రైలుకు నిలుపుదల చేసి, ఈ ప్రాంత ప్రజలకు హైదరాబాద్, నాగ్ పూర్ కు వెళ్ళేందుకు రవాణా సౌకర్యాన్ని వేగవంతం చేశారన్నారు. మంచిర్యాల కలెక్టరేట్ ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం వల్ల సమీప జిల్లాల ప్రజలకు, మారుమూల ప్రాంతాల సైతం హైకోర్టు సేవలు అందుతా యన్నారు. అదేవిధంగా బెల్లంపల్లిలో సబ్ కోర్టు భవనాన్ని త్వరగా ప్రారంభించాలని, మంచిర్యా లలో కుటుంబ సంబంధ బాంధవ్యాలు బలోపేతా నికై ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదే విధంగా మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి నిధులు మంజూరు చేస్తూ, ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఆర్థో బ్లాక్ ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ను కోరారు. రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లు మంచిర్యాలలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంప్రదించాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిబింబం బతుకమ్మ తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ సంబరాలు ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేక ఈ ప్రకృతిలో పువ్వును కొలిచే పండుగ బతుకమ్మ పండుగ చిన్న గూడూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో జరుపుకున్నారు చిన్నగూడూరు మండల కేంద్రంలో ముత్యాలమ్మ చెరువు దగ్గర ఆడపడుచులు పెద్ద సంఖ్యలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS


సోమవారం,
22-09-2025




# యూరియా పంపిణిలో రైతులకు "వెన్నుపోటు"

- ఒక్క బస్తా కోసం ఎర్రటెండల్లో క్యూ లైన్లో రైతులు, కౌలు రైతులు.
- ప్రతి రైతుకు ఒక్కో బస్తా మాత్రమే నంటూ ఆంక్షలు.
- అనుకూలంగా ఉన్న వారికి 3 నుండి 10 యూరియా బస్తాలా పంపిణి.
- వ్యవసాయ శాఖ నిబంధనలకు తూట్లు
- ఒక్క యూరియా బస్తా అందక రైతుల ఎదురుచూపు.
- కౌలు రైతుల యూరియా కోసం ఇక్కట్లు.
- సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ : బానోత్ దేవేందర్








**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, టైమ్స్ ఆఫ్ వార్త**

మహబూబాబాద్ జిల్లా కురవి ఉమ్మడి మండల పరిధిలో యూరియా పంపిణీలో అనేక అక్రమాలకు సంఘీభావం వ్యక్తమైంది. అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి రైతుకు ఒకే ఒక్క బస్తా మాత్రమే ఇవ్వాలని ఉన్నా, జిల్లాలో కొన్ని ఎంపికైన రైతులకు ఒక్కరికి 3 నుంచి 10 బస్తాల వరకు పంపిణీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఫలితంగా నిజమైన కౌలు రైతులు, ఉ తృత్తికు వస్తువులు కావాల్సిన రైతులు యూరియా కోసం రోస్ క్యూ లైన్లలో వేలిమురురుగా ఇరుక్కుంటున్నారు. రైతుల ఫిర్యాదు ప్రకారం ఎ-పిఓఎస్ (Electronic PO%) ద్వారా మాత్రమే పంపిణీ చేయాలని ఉన్న నియమాలను ఉల్లంఘిస్తూ మాన్యువల్ అమ్మకాలు నిర్వహించి, అధికారులకు అనుకూలంగా ఉన్నవారికి సోపాధికంగా ఎక్కువ బస్తాలు కేటాయిం చబడ్డాయి. అధికారిక ధర రూ.266 ఉండగా రైతులు కొన్న చోట్ల యూరియా బస్తాను రూ.280 లేదా అంతకి మించి కొనాల్సి వస్తున్నట్లు ఆరోపించారు. ఈ పరిస్థితి వల్ల రోజంతా క్యూ లో నిలిచి ఒక్క బస్తా కూడా లేని రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఒక రైతు విడుదలైన వర్ణనలో: "ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం నుంచే రాత్రివరకు నిలిచాం ౨ ఎండలో నీళ్లు, తినటానికి సమయం కూడా లేదుబీ చివరికి నిరాశే మిగిలింది," అని వర్ణించారు. రైతు నాయకుడు బానోత్ దేవేందర్ సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వారు పేర్కొనినట్లు ఉండే తుది విచారణ లేకపోతే పునరావృత పరిస్థితులు పెరుగే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరించారు. రైతుల అభ్యర్థన ౨ యూరియా పంపిణిలో ఉన్నతాధికారుల మోహరుతో తక్షణ, పారదర్శక దర్యాప్తు జరిపించి అవినీతిపై చర్యలు తీసుకోవాలని. వివరాలు రావడానికి వ్యవసాయ అధికారులు ఇంకా ప్రతిస్పందించలేదుబీ ఉన్నతాధికారుల స్పందనపై తదుపరి సమాచారం అందించినప్పుడే కొనసాగింపు కథనం వెలువడుతుంది.

# కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అన్నారు

## అలా అన్నవారే విచారణ చేటపట్టం లేదు

## సిబిఐకి అప్పగించినా పట్టింపు లేని కేంద్రం

## మరోమారు విమర్శలు గుప్పించిన మధుయాష్కీ

హైదరాబాద్: కాళేశ్వరంపై కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ మరోమారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీ-బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్లు బడుగులను దోచిన కవిత... ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?' అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్టు- ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు- లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా అని ప్రశ్నించారు. కవితపై నేరుగా ఆరోపణలు చేస్తూ, హిమాయత్‌నగర్‌లో ఉన్న విమలక్క ఆఫీస్‌ను ఖాళీ చేయించిందని, ఎక్కడా రెంట్ ఇవ్వకుండా చేసిందని ఆరోపించారు. కవితకు పోటీ-గా బతుకమ్మ పెట్టిందని కక్ష సాధించిందని, అలాంటి కవిత ఇప్పుడు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుందని విమర్శించారు. ఎంపీగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకున్నదని, 10 మందికి శిక్షణ ఇచ్చి 100 మంది డబ్బులు దోచుకుందని యాష్కీ ఆరోపించారు. రైతుల కుటు-ంబాలను ఆదుకుంటాం అని డబ్బులు వసూలు చేసి వెనకేసుకుందని, హీరో నాగార్జున లాంటి వాళ్ల నుండి కూడా డబ్బులు వసూలు చేసి రైతులకు ఇస్తా అన్నదని చెప్పారు. భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ... ఎన్‌డీఏ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని యాష్కీ అంచనా వేశారు. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం కోసం కేసీఆర్‌ను రక్షించే కుట్రను బీజేపీ చేస్తుందని, అందుకే సీబీఐ విచారణను ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. విచారణ చేసి కూడా కేసీఆర్ నిర్దోషి అని చెప్పే ప్రయత్నం కూడా జరగొచ్చని ఆయన హెచ్చరించారు. కేటీ-ఆర్‌పై కూడా విమర్శలు గుప్పించిన యాష్కీ.. కేటీఆర్... సీఎం రమేష్‌ను కలవలేదని చెప్పలేదు. చర్చ చేయలేదని కూడా చెప్పడం లేదని అన్నారు.

# బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన పట్టణ మునిసిపల్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఎంగిలి పూల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ బతుకమ్మ ఘాట్లను ఆదివారం పట్టణ మునిసిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పరిశీలించారు. ఈసందర్భం గా పట్టణంలోని పాత బస్టాండ్ మినీ ట్యాంక్ బండ్, తదితర ప్రాంతాల్లోని బతుకమ్మ ఘాట్లను మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించి, పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఘాట్లలో నీటి మట్టం, పారిశుద్ధ్యం, లైటింగ్ నిర్వహణ తదితర ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రజలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పండుగను సురక్షితంగా, జరుపుకోవడంలో మున్సిపాలిటీ పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత..

- నాలుగు కుటుంబాలకు మంత్రి పరామర్శ
- ఒక్కో కుటుంబానికి 4లక్షల పరిహారం అందచేత

**రాయచోటి,సెప్టెంబర్20 :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నలుగురు మృత్యువాత పడిన కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటు-ంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు-కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాలిక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే ప్రమాదాలు చోటు-చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు-కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.

# ఘనంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని పాత బస్టాండ్ లో టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు 65వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నూకల రమేష్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, ప్రజల ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు కార్యకర్తలకు మరింత సేవ చేయాలని భగవంతుని వేడుకున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు వేసిన పునాది, వారు చేసిన కృషే కారణమని తెలిపారు. ఇంద్రవెల్లి సభను లక్షలాది మందితో నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి పునర్జీవం పోసిన మహానాయకుడు ప్రేమ్ సాగర్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ముజాహిద్, చెన్నూరు నియోజవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి నయీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేవల్లి శ్రీకాంత్, నాయకులు జాడి రాజేందర్, అరకల సతీష్, నరేందర్, ఎస్ఎం కోఆర్డినేటర్ రంజిత్, నవీన్, అనిరుద్, పత్తి సురేష్, నర్వ సతీష్ లు పాల్గొన్నారు.

# లాభాలే కాకుండా సమస్యలను సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి సంస్థకు గత ఆర్థిక సంవత్సరం 2024 - 25లో వచ్చిన లాభాలు, కార్మికులు చెల్లించవలసిన లాభాల వాటా ప్రకటనకై సోమవారం హైదరాబాద్ లో నిర్వహించబోయే సమావేశంలో లాభాల తోపాటు చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ ఆధీనంలో గల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి గుల్ల బాలాజీ సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు ఆదివారం ప్రకటనలో సూచించారు. లాభాల వాటా ప్రకటన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోపాటు రాష్ట్ర మంత్రులు, కోల్ బెల్ట్ ప్రాంత ఎంపీ లు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ప్రజా ప్రతినిధులందరూ ఒకే వేదికపై హాజరవుతున్నారని, ఈ సందర్భంగా సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం (తెలంగాణ ట్రాన్స్కో, జెన్కో) నుండి రావాల్సిన 43 వేల కట్ల బకాయిలను చెల్లించాలని అదే వేదిక పైనుండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే, సింగరేణి కార్మికులకు న్యాయం చేసిన వారవుతారని తెలిపారు. అదే విధంగా శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు సింగరేణి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలైన సింగరేణి కార్మికుల సొంతింటి కల, పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లింపు, మారుపేర్ల సమస్యలు ప్రభుత్వ నిర్ణయం పై ఆధారపడి ఉన్నందున, వాటిని సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ వేదిక ద్వారా తీసుకువెళ్లి, పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు..

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు
- 23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20 :** మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళుతుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది.

తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి



మోసపోవద్దు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని సీపీ తెలిపారు..

## బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ములుగు జిల్లా కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాలు అట్టహా సంగా మొదలైనవి. వివిధ కాల నీలలోని ప్రజలు శివాలయం ఆవరణలో బతుకమ్మ తొలి రోజుఎంగిలిపూలబతుకమ్మ సంబురాలు అంబరాన్నంటా యి. మహిళా లోకంఉ త్సా హంగా ఆడిపాడింది. వేడుక సందర్భంగా ఉదయం నుం చేచిన్నా పెద్దా సందడి కని పించగా, నిష్టతో పేర్చిన బతు కమ్మలను తెచ్చి కూడళ్లు, ఆలయాలు, వాకిళ్లలో ఉంచి చుట్టూ చేరి ఆడబిడ్డలు చేసిన బృందగానాలు, కోలా టాలతో వీధులన్నీ మార్మోగాయి. 'ఏమేమి పువ్వ ప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయప్పునే గౌరమ్మ'.. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో'.. అంటూ గౌరమ్మకు పూల జాతర కొనసాగింది. ఈ వేడుకలకు ములుగు ఎస్సై వేంకటేశ్వర రావుఆధ్వరంలో పోలీస్ ఇబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు.

## నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద.. 26 గేట్లు ఎత్తివేత

నల్లగొండ-సెప్టెంబర్21: నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు నిండు కుండలా మారింది. ఈ క్రమంలో సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేశారు. దీంతో కృష్ణమ్మ ఆంధ్రా వైపు పరుగులు పెడుతుతోంది. సాగర్ జలాశయం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2,58,272 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయినీటిమట్టం590అడుగులు , ప్రస్తుత నీటిమట్టం 587.40 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటి నిల్వ 305.74 టీఎంసీలుగా ఉంది.

## నీట్ యూజీ పరీక్షలో ఆటో డ్రైవర్ కూతురికి మెడికల్ సీట్

మాగనూరు : ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సాధారణ ఆటో డ్రైవర్ కూతురు నందిని ఎంబీబీఎస్ సీట్ సాధించింది. మాగనూరు మండల కేంద్రానికి ఆటో డ్రైవర్ దండు బసవరాజ్ కూతురు నందిని 2025 మే 5వ తేదీన నీట్ యూజీ పరీక్ష రాయడంతో జూన్ 14వ తేదీన వెలువడిన ఫలితాలలో 720 మార్కులకు గాను 452 మార్కులు సాధించింది .ఆల్ ఇండియా 1,13,751 ర్యాంకుతో ప్రతిభ కనపరిచి జగిత్యాల జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఓపెన్ కేటగిరిలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది . ఎంబీబీఎస్ సీట్ సాధించిన నందిని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మండల నాయకులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు.

## గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



హైదరాబాద్‌లో హైడ్రా మరోసారి బుల్డోజర్లకు పనిచెప్పింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో సర్వే నంబర్ 397లో 300 ఎకరాలకు పైగా ఉన్న భూమిలో నిర్మించిన ఇండ్లను కూల్చివేశారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ బోరున విలపించారు. హైడ్రా మీద మన్నువడ.. మమ్మల్ని రోడ్డుపాలు చేసింద్రు అని మహిళలు మండిపడ్డారు. మరోవైపు కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తామంతా డబ్బులకు ఇండ్లను కొనుక్కున్నామని, వాటిని అమ్మిన వాళ్లపై చర్యలు తీసుకోవాలంటూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీలకు అడ్డుగా నిల్చొని నిరసన తెలిపారు. దీంతో పోలీసులు, హైడ్రా సిబ్బంది వారిని అక్కడి నుంచి పం పించి కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, హౌసింగ్‌బోర్డు విభాగాలకు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వాలు భూములిచ్చాయి. ఆయా విభాగాలు తమ కార్యకలాపాలు ప్రారంభించకపోవడంతో అక్రమార్కుల కన్ను వాటిపై పడింది. భూ ములను కబ్జాచేసి కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్ పరిసర ప్రాం తాల్లో పనులు చేసుకుంటున్న వారికి సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అమ్మేస్తున్నారు. అక్రమార్కులకు అధికారులు తోడవడంతో ఆయా నివాసా లకు నల్లాలు, కరెంటు మీటర్లు వచ్చాయి. ఈ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్ విలువ రూ.40 నుంచి 50 కోట్ల వరకు ఉంటుంది. కాగా, గాజులరా మారం కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. రెవెన్యూ అధికారులు, పోలీసు సహాయంతో గాజులరామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నవారిలో రియలెస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు ఉన్నారని చెప్పారు. ఆక్రమణలకు గురైన భూముల్లో 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అధికా రులతో స్థానిక నేతలు కుమ్మక్కై 50, 100 గజాలుగా పేదలకు స్థలాలు విక్రయించారని వెల్లడించారు. 6 నెలల్లో ఐదారుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారని చెప్పారు. కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలను తొలగించట్లేదని, వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటినే కూల్చివేస్తున్నామన్నారు. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకుని కంచె ఏర్పాటు చేస్తామన్నారు. ధనవంతులకు ఇచ్చిన కొన్ని పట్టాలు (ORCలు) నకిలీవని తేలిందని చెప్పారు. రూ.13 వేల కోట్ల విలువైన 275 ఎకరాలకుపైగా భూమిని స్వాధీనం చేసుకుంటామని వెల్లడించారు.

## రేపటి నుంచి అమల్లోకి జీఎస్టీ కొత్త శ్లాబులు..

### 5 గంటలకు జాతినుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం

న్యూఢిల్లీ,



సేవల పన్ను (జీఎస్టీ) ధానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు మరి కొన్ని గం టల్లో అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం చలామణిలో ఉన్న నాలుగు శ్లాబుల (5, 12, 18, 28) విధానంలో రెండింటిని (12, 28) కేంద్రం తొలగించిన విషయం తెలిసిందే. దీంతో 5, 18 శ్లాబులు మాత్రమే మిగిలాయి. అన్ని వస్తువులు, సేవలను ప్రభుత్వం ఈ రెండు శ్లాబుల్లోకే తీసుకొచ్చి ంది. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించనున్నారు. జీఎస్టీ 2.0 పేరుతో తీసు కొచ్చిన ఈ సంస్కరణలు సోమవారం నుంచి (సెప్టెంబర్ 22) అమల్లోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. కొత్త జీఎస్టీ శ్లాబుల దృష్ట్యా ప్రధాని ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసా గించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ.. ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన కమిటీకి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల మంత్రులతో కూడిన బృం దం తాజాగా ఆమోదం తెలిపింది. అల్ట్రా లగ్జరీ, సిన్ గూడ్స్ (సిగరెట్లు వంటివి)పై 40 శాతం పన్ను విధించడం కూడా కేంద్ర ప్రతిపాదనలో ఉందని యూపీ ఆర్థికమంత్రి సురేష్ కుమార్ ఖన్నా తెలిపారు. 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జీఎస్టీలో కనీస పన్ను 5 శాతం స్లాబులో రోజువారీ నిత్యావసర వస్తూత్పత్తులున్నాయి. ఇక స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్, ఆయా రకాల సేవలపై 18 శాతం, పొగాకు, ఇతర విలాసవంతమైన ఐటమ్స్‌పై గరిష్ఠంగా 28 శాతం పన్నులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే అదనంగా పాన్ మసాలా, లగ్జరీ కార్లు తదితరాలపై జీఎస్టీ నష్టపరిహార సెస్సును కూడా విధిస్తున్నారు. జీఎస్టీ అమలుతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి వాటిల్లుతున్న నష్టాలను భర్తీ చేయడానికే ఈ సెస్సు. అలాగే కొన్ని నిత్యావసరాలకు జీఎస్టీ మినహాయింపుండగా.. ప్రత్యేకంగా వజ్రాలు, సానబెట్టిన రత్నాలు, బంగారంపై 0.25 శాతం నుంచి 3 శాతం వరకు జీఎస్టీ విధిస్తున్నారు.

## రాబోయే 3 గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు.. జర జాగ్రత్త..!



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో 3 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రంగారెడ్డి, యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ, వరంగల్, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 22న నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహ బూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లా ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవణ శాఖ తెలిపింది. ఈ సమయంలో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ నెల 25వ తేదీ నాటికి తూర్పు మధ్య బంగా ళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్ప పీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని అధికా రులు పేర్కొన్నారు. తదుపరి ఆ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈ నెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. ఈ వాయు గుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27 నాటికి తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు.





## సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)..

పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని అన్నారు. గద్దెలను యథాతథంగాఉంచి సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని చెప్పారు. గిరి జన సంప్రదాయంఉట్టిపడేలా స్వాగతతోరణం డిజైన్లు ఉండాలని చెప్పారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో సర్కార్ విఫలం

(మొదటి పేజీ తరువాయి)..

డివిజన్‌లో వరదలో మునిగిపోయిన పలు కాలనీలను పరిశీలించి, బాధితులకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి హరీశ్ రావు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరద వల్ల ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయా యన్నారు. తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు హైదరాబాద్‌లో ఏడెనిమిది మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారన్నారు. వారి చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని దుయ్యబట్టారు.

## హెచ్-1బి వీసా ఫీజు పెంపుపై ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)..

చేయడం మా యువతపై, అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న కంపెనీలపై తీవ్రమైన అనిశ్చితి కలిగిస్తుంది. మన దేశం, ముఖ్యంగా తెలంగాణ ఐటీ వృత్తిదారుల ప్రయోజనాలను కాపాడేలా భారత ప్రభుత్వం వెంటనే దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని అమెరికాకు వెళ్తున్న వేలాది మంది ఐటీ నిపుణులు ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ, వ్యాపార అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని మంత్రి పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం ఈ విషయంలో ఆర్థిక, వ్యాపార పరమైన దుష్పరిణామాలను అర్థం చేసుకునేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమ సంఘాలు, ఎన్ఆర్ఐ నెట్‌వర్కులు ఒకే వేదికపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలగింపులు లేదా ఇబ్బందులు ఎదుర్కొనే నిపుణుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని మరియు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసి రాష్ట్ర ప్రతిభకు తగిన రక్షణ కల్పించడానికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు.

## బడాబాబుల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)..

329/1, 342 లో ఉన్న ప్రభుత్వ భూమిని 60 గజాలు, 120 గజాల ప్లాట్లచొప్పున పేదలే లక్ష్యంగా పెట్టుకుని అమ్మేసుకున్న రౌడీషీటర్లు, స్థానిక చోటమోటా నాయకులు, గుండాగిరి, దాదాగిరితో బతుకుతున్న మరికొందరికి కూడా హైడ్రా చెక్ పెట్టింది. జగద్గిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ ఉన్న షేక్ అబిద్ ఏకంగా లక్ష్మి మురళి హుస్సేన్ పేరుమీద ప్లాట్ల విక్రయాలు జరిపారు. బోడాసు శ్రీనివాస్(డాన్ సీను), ఏసుబాబు, సయ్యద్ గౌస్ బాబు, మనీష్, దేవా ఇలా ఎవరికి వారు ఆక్రమించేసి ప్లాట్లుగా అమ్మేసుకున్న వారికి హైడ్రా ఆదివారం చెక్ పెట్టింది. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా వీరికి సహకరించినట్టు సమాచారం. దీనిపై పూర్తి స్థాయిలో హైడ్రా విచారణ చేపట్టింది. 60, 120 గజాల చొప్పున ప్రహరీ నిర్మించి.. అందులో ఒక గదిని కట్టి.. కిరాయి లేకుండా ఒక కుటుంబానికి అద్దెకు ఇవ్వడం.. కొనుగోలుదారుడు దొరికిన తర్వాత ఆ ప్లాట్‌ను అమ్మేయడం.. తర్వాత మరో ప్లాట్ ఇలా సాగిపోయిన కబ్జాలకు హైడ్రా చెక్‌పెట్టి... ఆక్రమణల దందాకు బ్రేకులు వేసింది.

**పేదల ఇళ్ల జోలికి వెళ్ల లేదు..**

ఇప్పటికే నివాసం ఉంటున్న వారి ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లలేదని మరోసారి స్పష్టంచేసింది. రౌడీల ఆధీనంలో ఉండి అమ్మకానికి సిద్ధంగా ప్రహరీలు నిర్మించి ఉన్న వాటిని మాత్రమే హైడ్రా తొలగించింది. అక్కడ నివాసం ఉంటున్న పేదల ఇంటింటికీ వెళ్లిన హైడ్రా అధికారులు పదేపదే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మొదట్లో అక్కడ నివాసం ఉంటున్నవారు ఆందోళన చెందినా.. వారికి స్పష్టమైన హామీ లభించడంతో ఊరట చెందారు. హైడ్రా, జీహెచ్ ఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులు పలుమార్లు ఈ విషయాన్ని స్పష్టం చేయడంతో పాటు.. అక్కడ కూల్చివేతలను గమనించిన స్థానికులు ఆందోళన చెందలేదు. ఎవరైతే అక్కడ బోర్డులు పెట్టి ప్లాట్ల విక్రయాలకు పాల్పడుతున్నారో వారే ఆందోళనకు దిగారు. నవాసితులుగా చూపించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ ఎత్తుగడలన్నిటినీ చిత్తు చేస్తూ ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసే పనిని వేగవంతం చేసింది.

**పూర్తి స్థాయిలో పరిశీలించాకే చర్యలు..**

గాజుల రామారంలోని సర్వేనంబరు 307 తో పాటు.. ఆ పక్కనే ఉన్న సర్వే నంబర్లలో 444 ఎకరాలకు పైగా ప్రభుత్వభూమి ఉంది. ఇందులో సర్వే నంబరు 307లోనే 317 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అప్పటి ప్రభుత్వం ఈ భూమిని అప్పగించింది. ఆ తర్వాత రాష్ట్రం విడిపోవడం.. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు చెందిన ఆస్తుల పంపకాల్లో జరిగిన జాప్యాన్ని ఆసరాగా తీసుకుని ఎవరికి వారు ఆక్రమణలకు పాల్పడ్డారు. ఈ విషయమై హైడ్రాకు స్థానికుల నుంచి పెద్ద మొత్తంలో ప్రజావాణిలో ఫిర్యాదులందాయి. ఆ ఫిర్యాదుల మేరకు సర్వే నంబర్ల వారీ.. విచారణను హైడ్రా చేపట్టింది. రెవెన్యూ అధికారులు, జీహెచ్ ఎంసీ, ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులతో 5 - 6 సార్లు సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. 6 నెలలకు పైగా పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకుంది.

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 22-09-2025
8

## ప్రకృతినే దేవతగా పూజించే పండుగ

# బతుకమ్మ పండుగ..

### రాష్ట్రంలో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు.. వాడవాడలా ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రకృతిలో లభించే తీరొక్క పూలను వరుసలుగా పేర్చి,ప్రకృతినే దేవతగా పూజించే పండుగ బతుకమ్మ పండుగ.ప్రపంచంలో మరెక్కడాలేని రీతిలో తెలంగాణకే ప్రత్యేకమైన రంగురంగుల పూల పండుగ బతుకమ్మ.బతుకమ్మ అంటే బతుకు దెరువును మెరుగు పరిచే అమ్మ అని అర్థం. ప్రకృతి నుంచి సేకరించిన పూలను తిరిగి ప్రకృతికే సమర్పించడం బతుకమ్మ పండుగ విశిష్టత.విభిన్నమైన పూలతో బతుకమ్మను చేసి, పూజించి, తెలంగాణ ఆడపడుచులు ఆనందోత్సాహాలతో,సంప్రదాయంగా, వేడుకగా జరుపుకునే పూలపండుగ బతుకమ్మ.తొమ్మిది రోజుల పాటు జాతరలా సాగే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల బతుకు తెరువును ఆవిష్కరిస్తుంది.ఆట పాటలతో సేద తీరుస్తూ, జీవన సంబరాన్ని ఆవిష్కరిస్తుంది.రాష్ట్రంలోని ఆడపడుచులు బతుకమ్మ పండుగను మహాలయ అమావాస్య నాడు అనగా నేటి నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు పెట్టి, తొమ్మిది రోజులు వివిధ పేర్లతో, నైవేద్యాలతో బతుకమ్మకు కొలుస్తారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మహాలయ అమావాస్యను పురస్కరించుకొని వాడవాడలా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

### ఎక్కువగా ప్రజలలో ప్రాచుర్యంలో ఉన్న కథానుసారం...


పూర్వం భట్టునరసింహ అనే రాజు కవిచోళ దేశాన్ని పాలించేవాడు. ఆయన చాలా ధర్మాత్ముడు,అతని భార్య సత్యవతి. ఒక యుద్ధంలో రాజు తన బంధుమిత్రులను కోల్పోయి, తన భార్య సత్యవతితో అడవులకు వెళ్లిపోయాడు.అనంతరం ఆయన మహాలక్ష్మీదేవి గురించి ఘోర తపస్సు చేయగా,మహాలక్ష్మీదేవి కరుణించి,సాక్షాత్కరించి ,ఏదైనా వరం కోరుకోమనగా,సంతానం లేక బాధపడుతున్న తమకు నీవే మా కుమార్తె గా జన్మించాలని వేడుకున్నాడు.కొంత కాలానికి సత్యవతి గర్భాన శ్రీమహాలక్ష్మీదేవి జన్మించిందని,ఆ బాలికను చూచి మునులు, ఋషులు ఎంతో సంతోషించి,ఆయురారోగ్యాలతో బాగా బతుకమ్మ అని దీవించారని చెప్పుకుంటారు.ఆనాటి నుండి ఆమెను బతుకమ్మ అని పిలవసాగారని,బతుకమ్మ జన్మించిన కొంత కాలానికే రాజు తిరిగి తన రాజ్యాన్ని సంపాదించి,రాజ్యమేలాడని,ఆ రాజ్య ప్రజలు సుఖశాంతులతో ఎంతో ఆనందంగా జీవించసాగారని,బతుకమ్మ పెరిగి పెద్దదై, యుక్త వయస్సు వచ్చాకా శ్రీమహావిష్ణువే చక్రాంకుడు అనే రాజుగా వచ్చి,ఆమెను వివాహమాడాడని, ఆ దంపతులు ఎంతో కాలం సిరి సంపదలతో రాజ్య పరిపాలన చేశారని తెలంగాణ ప్రజలు కథగా చెప్పుకుంటుంటారు.తెలంగాణ ప్రజలు దసరా పండుగ సమయంలో



బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తారు.బతుకమ్మనే ఇక్కడి ప్రజలు బొడ్డమ్మగా, గౌరమ్మగా భావించి,పూజలు చేస్తారు.ఒక పళ్ళెంలో రంగు రంగు పూలతో గుండ్రంగా ఎత్తుగా బతుకమ్మ ను పేర్చి,పసుపు ముద్ద చేసి, ఆ ముద్దను గౌరమ్మగా భావించి,బతుకమ్మ పై పెట్టి,దేవుని ముందు ఉంచి, పూజలు చేసి,నైవేద్యాలు సమర్పించి, ఇరుగు పొరుగు స్త్రీలతో కలిసి వారు చేసిన బతుకమ్మలను ఒక్క చోటికి చేర్చి, అందరూ కలిసి లయబద్ధమైన అడుగులు వేస్తూ, చప్పట్లు కొడుతూ బతుకమ్మల చుట్టూ లయ బద్దంగా పాడుతూ బతుకమ్మను ఆడతూ, అమ్మ వారిని కొలుస్తారు. తెలంగాణ సాంస్కృతిక జీవనా వైవిధ్యం ఇతర ప్రాంతాలకు భిన్నం. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైన పండుగ బతుకమ్మ పండుగ. వర్షాకాలం ముగిసి, జల వనరులు సమృద్ధిగా నిండి,పూలు బాగా వికసించే కాలంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తంగేడు, గునుగు, కట్ల,గుమ్మడి, గన్నేరు, రుద్రాక్ష, బంతి, చేమంతి, బీర, కాకర వంటి పూలతో బతుకమ్మను అందంగా ముస్తాబు చేస్తారు.బతుకమ్మ పండుగ అన్ని రోజులు రాష్ట్రంలోని పల్లెలు,పట్నాలు పూల వనాలౌతాయి.బతుకమ్మ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, పాట కూడా,పాట లేని పండుగను ఊహించలేం ,బతుకమ్మ పాటలన్నీ తెలంగాణ బిడ్డల కష్టసుఖాలు కలబోతగా పేర్కొనవచ్చును.చరిత్ర, సంస్కృతుల మేలు కలయికగానూ బతుకమ్మ పండుగను పేర్కొంటారు.బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ఒక సంబురం, చిన్ననాటి స్నేహితులంతా కలుస్తారన్న నమ్మకంతో ఆడపిల్లలు తప్పకుండా తమ పుట్టింటికి వెళ్లడానికి ఆసక్తి చూపుతారు.

### తొమ్మిది రోజులు వివిధ పేర్లతో బతుకమ్మ...

తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగలో ఎనిమిది రోజులు బతుకమ్మకు వివిధ పేర్లతో, వివిధ రకాల నైవేద్యాలు సమర్పిస్తారు. మహాలయ అమావాస్య మొదటిరోజు బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ గా కొలచి,బతుకమ్మకు నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా పెడతారు. రెండవ రోజు బతుకమ్మను అటుకుల బతుకమ్మ గా కొలచి, సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.మూడవ రోజు బతుకమ్మను ముద్దపప్పు బతుకమ్మ గా కొలచి, ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి నివేదిస్తారు. నాలుగో రోజు బతుకమ్మను నానే బియ్యం బతుకమ్మ గా కొలచి, నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఐదో రోజు బతుకమ్మను అట్ల బతుకమ్మ గా కొలుస్తు, అట్లు లేదా దోశలు నైవేద్యంగా సమర్పిస్తారు.ఆరవ రోజు అలిగిన బతుకమ్మ అని బతుకమ్మ సంబరాలు నిర్వహించరు. ఏడవ రోజు వేపకాయల బతుకమ్మగా కొలిచి, బియ్యం పిండిని బాగా వేయించి,వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదో రోజు బతుకమ్మ వెన్నముద్దల బతుకమ్మగా కొలచి, నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. తొమ్మిదో రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మగా కొలచి,పెరుగన్నం, చింతపండు పులిహోర,కొబ్బరన్నం,నువ్వులన్నం, బియ్యం, నువ్వులు,పల్లిలు, మక్కలు తదితర వాటితో సద్దులు తయారు చేసి



ఐదురకాల నైవేద్యాలు అమ్మవారికి నివేదిస్తారు.తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మపై ఉంచిన పసుపుతో తయారు చేసిన గౌరమ్మను మహిళలు తమ పుస్తెలకు అద్దుకుంటూ,ఇతర ముత్తైదువులతో పంచుకొని, తమ భర్తలకు ఆపదలు తొలగి, తమ మాంగళ్యం చల్లగా చూడలని అమ్మవారిని కోరుకుంటారు.అదేవిధంగా కొంతమంది రొట్టె,రవ్వ,బెల్లం లేదా చక్కెర తో కలిపి తయారు చేసిన మలీదను అందరికీ పంచితే శుభం జరుగుతుందని మలీదలు అందరికీ పంపిణీ చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మతో ఆదివారం నుండి తెలంగాణ అంతటా బతుకమ్మ పండుగ మొదలైంది.ప్రకృతితో మమేకమై ఆట పాటలతో, ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. పండుగ నాటికే ప్రకృతి అంతా పూలవనంగా మారుతుంది.ప్రకృతిలో సేకరించిన మాలను ప్రకృతికే సమర్పించడం అనే ఉద్దేశ్యంతో బతుకమ్మలను నీటిలో విడిచి పెడతారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిస్తూ రాష్ట్రంతో పాటు దేశ విదేశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. ఎంగిలి పూల బతుకమ్మ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పల్లె పట్టణాలలో సందడి నెలకొంది. పట్టణాలలోని పెద్ద ఎత్తున వివిధ రకాల బతుకమ్మ పూల విక్రయాలు చేపట్టడంతో, ప్రజలు పూల కొనుగోలకు బారులు తీరారు.



# నేటి నుంచే కొత్త జీఎస్టీ..

**(మొదటి పేజీ తరువాయి)..**

5 శాతం పరిధిలోకి వచ్చేవి:
నెయ్యి, పన్నీరు, డ్రైఫ్రూట్‌లు, బిస్కట్లు, జామ్, కెచప్‌లు, నామ్‌కీన్
టూత్ పేస్ట్‌లు, సబ్బులు, షాంపూలు
ప్యాకేజ్ ఆహారం.. అనగా బిస్కట్లు, స్నాక్స్, జ్యూస్‌లు
కండెన్స్‌డ్ పాలు, డెయిరీ ఉత్పత్తులు
హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్, టాల్కమ్ పౌడర్, ఫేస్ పౌడర్
కాఫీ, ఐస్‌క్రీమ్‌లు
సైకిళ్లు, స్టేషనరీ, స్కూల్ ఆఫీస్ సామాన్లు (పెన్సిళ్లు, నోట్‌బుక్స్)
దుస్తులు, పాదరక్షలు
ఔషధాలు, గ్లూకోమీటర్లు, డయాగ్నస్టిక్ సేవలు
18 శాతం పరిధిలోకి వచ్చేవి:
గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్: ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లు, డి ష్ వాషర్లు, పెద్ద తెర ఉన్న టెలివిజన్లు.
గృహ నిర్మాణం సిమెంట్, నిర్మాణ సామగ్రి
ఆటోమొబైల్స్: ద్విచక్ర వాహనాలు చిన్న కార్లు (1200 సీసీ కన్నా తక్కువ) ఇన్సూరెన్స్, ఫైనాన్స్
బీమా, ఆరోగ్య బీమా పాలసీలు
40% పన్ను పరిధిలోకి వచ్చేవి..
పొగాకు ఉత్పత్తులు, మద్యం, పాన్ మసాల
ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ వేదికలు.
లగ్జరీ వాహనాలు, ప్రీమియం లిక్కర్
3500 సీసీ కన్నా ఎక్కువ సామర్థ్యం ఉన్న లగ్జరీ ద్విచక్ర వాహనాలు
కోకా కోలా, పెప్సీ లాంటి సాఫ్ట్ డ్రింక్‌లు.
జీఎస్టీ సంస్కరణలతో వృద్ధి వేగవంతం: మోదీ




దేశంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే జీఎస్టీ సంస్కరణలు భారత వృద్ధిని వేగవంతం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నొక్కి చెప్పారు. ఇది ఆత్మ నిర్భర్ భారత్ కోసం ఒక పెద్ద, అతిముఖ్యమైన అడుగు అని, స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహాన్నిచ్చి దేశ శ్రేయస్సుకు అనుసంధానిస్తుందని ఉద్ఘాటించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన సవరించిన జీఎస్టీ రేట్ల అమలును గుర్తు చేశారు. విదేశీ మూలాల వస్తువులు తెలియకుండానే ప్రజల దైనందిన జీవితంలో భాగమయ్యాయని, ఈ క్రమంలో స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి : సీతక్క

హైదరాబాద్,



భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

## ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమిటి

### వీసా రుసుమలు పిడుగుపై ఓవైసీ విమర్శలు

హైదరాబాద్

హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సం తకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారం స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదా రులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999